# ఆత్మకథ
## (బోధామృత సారము)

ఇది ఆత్మకథ. మన అందరి ఆత్మకథ. ఆత్మకథ సర్వ వేదాంతసారమై, ప్రతి వాక్యములోనూ ఉపనిషత్ ప్రతిపాదకమైన, అద్వైతామృతధారను కురిపిస్తుంది. ఇది మీ అందరి ఆత్మకథ. మన ఆత్మకథ. సర్వాత్మ కథ. పరమాత్మ కథ. ఇదిగో "ఆత్మ" కథ.

**1. పుట్టు**

**పుట్టులేదు నాకు నేను బ్రహ్మ**
**యెట్టి దన యది సత్యమంద్రు**
**యెట్టి చోటంత వెలుగు యుండు**
**యెట్టి దానికి అంతంబు లేదు.**

**2. మెట్టు**

**మెట్టితిని నేను దేహమందు**
**యెట్టి దానిని అసత్యమంద్రు**
**యెట్టి చోట చీకటియె యుండు**
**యెట్టి దానికి అంతంబు ధ్రువము.**

**3. గుట్టు**

**అట్టి అసత్యమున సత్యమగుచు, గట్టి చీకటిని వెలుగు చేసి**
**కట్టె, దానికి జీవంబు నిచ్చి, మట్టిని మణిగ చేసితిని నేను.**
**అట్టి దేహమున నేనున్న యపుడు, పుట్టులేని బ్రహ్మ నేనను మాట మరచిపోయి**
**ఇట్టి దేహము నేనని భ్రాంతి చెందుచుండి, మట్టిలోని మణిని నేను చూడకుంటి**

**4. గట్టు**

**గిట్టికట్టె అయ్యె దేహమ్ము నేను వీడ, అట్టి దేహములను మరల మరల పొంది**
**గుట్టు, అదియె నేనని జ్ఞానబోధ, ప్రత్యభిజ్ఞ వలన తెలిసికొనగ, పట్టియుండిన కర్మలు అపుడె వదలి**
**పుట్టులేని గట్టున వెలసితిని వెలిగి, అట్లు బ్రహ్మ బ్రహ్మముగ నున్న ఆత్మ నేను.**

### ఇది ఆత్మకథ

(భృగువారుణి విద్య–పేజీ 532, ఆనందమయవిద్య–పేజీ 533, అమృతవిద్య–పేజీ 551, సద్విద్య–పేజీ 547, సత్యవిద్య–పేజీ 536, పరమపురుష విద్య–పేజీ 544, జ్యోతిషాంజ్యోతి విద్య–పేజీ 556, పర్యంకవిద్య–పేజీ 552, దేవయానమార్గము–పేజీ 426, బ్ర.సూ.–536, తై.ఉ.II–1, పైంగల.ఉ.–2)